ChimataMusic.com

# నీలాలు కారేనా.. కాలాలు మారేనా..

**చిత్రం: ముద్దమందారం (1981)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: ??**

**సంగీతం: రమేష్ నాయుడు**

---

**పల్లవి:**

నీలాలు కారేనా.. కాలాలు మారేనా??

నీ జాలి నే పంచుకోనా??

నీ లాలి నే పాడలేనా??

జాజి పూసే వేళ.. జాబిల్లి వేళ..

పూల డోల నేను కానా??

నీలాలు కారేనా.. కాలాలు మారేనా??

నీ జాలి నే పంచుకోనా??

నీ లాలి నే పాడలేనా??

జాజి పూసే వేళ..జాబిల్లి వేళ..

పూల డోల నేను కానా??

## చరణం 1:

సూరీడు నెలతేడు సిరిగల దొరలే కాదులే..

పూరి గుడిసెల్లో, పేద మనసుల్లో వెలిగేటి దీపాలులే!!

ఆ నింగి, ఈ నేల కొనగల సిరులే లేవులే..

కలిమి లేముల్లో, కరిగే ప్రేమల్లో నిరుపేద లోగిళ్ళులే!!

నీలాలు కారేనా.. కాలాలు మారేనా..

నీ జాలి నే పంచుకోనా??

నీ లాలి నే పాడలేనా??

జాజి పూసే వేళ.. జాబిల్లి వేళ..

పూల డోల నేను కానా??

## చరణం 2:

ఈ గాలిలో తేలి వెతలను మరిచే వేళలో..

కలికి వెన్నెల్లో, కలల కన్నుల్లో కలతారిపోవాలిలే!!

ఆ తారలే చేరి తళతళ మెరిసే రేయిలో..

ఒడిలో నువ్వుంటే, ఒదిగి పోతుంటే కడతేరి పోవాలిలే!!

నీలాలు కారేనా.. కాలాలు మారేనా..

నీ జాలి నే పంచుకోనా??

నీ లాలి నే పాడలేనా??

జాజి పూసే వేళ.. జాబిల్లి వేళ..

పూల డోల నేను కానా??

నీలాలు కారేనా.. కాలాలు మారేనా..

నీ జాలి నే పంచుకోనా??

**నీ లాలి నే పాడలేనా??**

**జాజి పూసే వేళ.. జాబిల్లి వేళ..**

**పూల డోల నేను కానా??**